

విత్తనాలను అందుబాటులో ఉంచాలి

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయాధికారి వి.రాము అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న కందుకూరు సహాయ వ్యవసాయ సహాయకులు డాక్టర్ పి.అనసూయ మాట్లాడుతూ ప్రతి నెల రెండో శుక్రవారం జరిగే సమావేశానికి సభ్యులు,ఇతర శాఖ అధికారులు అందరూ సమావేశమై, ప్రస్తుత సీజన్లలో రైతులకు ఏమేమి అవసరమో వారి సలహాలు, సూచనలు ఉన్నతాధికారులకు తెలియజేయాలని చెప్పారు.చైర్మన్ టి.నరసింహారావు మాట్లాడుతూ రైతులకు వ్యక్తిగత యంత్ర పరికరాలను సరఫరా చేయాలన్నారు. వ్యవసాయాధికారి రాము మాట్లాడుతూ ప్రతీ ఆర్బికె రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులు ముందుగానే మీ పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు.సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారి డాక్టర్ బ్రహ్మయ్య, వి.గీతాప్రకాష్, పి.మాధవ, జి.మేకపాడు సర్పంచ్ జి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ పి.అనసూయ

యువగళానికైనా కలిసి వచ్చేనా..!

◆12న జిల్లాకు లోకేష్ రాక...
◆నెల రోజులు ఇక్కడే యాత్ర
◆ఐక్యంగా పెద్ద నేతలు

యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం ప్రస్తుతం కడప జిల్లాలో కొనసాగుతోంది. అటు తరువాత బద్వేలు మీదుగా మర్రిపాడు నుంచి జిల్లాలో ప్రవేశించనుంది. ఇప్పటికే చిత్తూరు, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలలో పాదయాత్ర సాగింది. ఉమ్మడి జిల్లాల కేంద్రంగా యాత్ర సాగుతోంది. నెల్లూరు జిల్లాలో జరిగే యాత్రను విజయవంతం చేయడానికి పార్టీ నేతలు, కార్యకర్తలు సన్నాహాలు మొదలు పెట్టారు. ఈ నెల 12 నుంచి నెల రోజులపాటు ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నారు..

నారా లోకేష్ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రాజకీయాలు రాష్ట్ర రాజకీయాలను వణికిస్తున్నాయి. ఇటీవల వైసిపి నుంచి ముగ్గురు ఎంఎల్ఎలను ఆపార్టీ బహిష్కరించిన విషయం తెలిసిందే. ముగ్గురు ఎంఎల్ఎలు ప్రస్తుతం టిడిపితో టచ్‌లో ఉన్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అక్టోబర్‌లోనో, ఆనం రామనారాయణరెడ్డి జూన్ లేదా జులైలోనో, ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఒకటో, రెండో నెల్లో టిడిపిలో చేరనున్నారు. ప్రస్తుతం లోకేష్ పాదయాత్ర సమయానికి వారు కలిసి వస్తారా అనే చర్చ సాగుతోంది. వీరే కాకుండా మరికొందరు నేతలు, కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకోడానికి సన్నాహాలు సాగుతున్నాయి. ఈనెల 12 లోకేష్ యాత్ర జిల్లాలోకి రానుంది. మర్రిపాడు మండలంలో పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఇప్పటికే టిడిపి నేతతో కలిసి పనిచేస్తున్నారు. మాజీ ఎంఎల్ఎలు కంభం విజయ రామిరెడ్డి, బొల్లినేని రామారావు, కలిసి వచ్చారు. లోకేష్ పాదయాత్ర సమయానికి ఆయనతో కలిసి తిరుగుతారా? చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరుతారా? చూడాల్సి ఉంది. ఆయన అనుచరులు, కార్యకర్తలను పాదయాత్రకు సమాయత్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇక్కడ నుంచి ఎన్ఆర్ఐ సురేష్ ఉదయగిరి కేంద్రంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. తనకు టికెట్ వస్తుందని ఆశతో ఉన్నారు. మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచల్ బాబుయాదవ్ నేనున్నానంటున్నారు. ఆత్మకూరు నియోజకవర్గం నుంచి దాదాపు ఆనం రామనారాయణరెడ్డి ఉంటారని ప్రచారం సాగుతోంది. ఆయన అను చరులు ముందుకొచ్చి పనిచేస్తారని చెబుతున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం మొత్తం కోటంరెడ్డి సోదరులు చూడాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అందుకు అనుగుణంగా భారీ ఏర్పాట్లు చేయాలని చూస్తున్నారు. మరో వైపు ఆజీజ్, ఆయన అనుచరులు తమ సత్తా చూపాలని తహతహలాడుతున్నారు. నెల్లూరు నగరంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పి.నారాయణ, బాధ్యతలు తీసు కోనున్నారు. కోవూరులో పోలంరెడ్డి ఉండగా, కావలిలో ఎక్కువ మంది నేతలు క్యూ కట్టారు. మాజీ ఎంపిపి కావ్య కృష్ణారెడ్డి, పసుపులేటి సుధాకర్., సుబ్బా నాయుడు, క్యూలో ఉండగా, బీద రవిచంద్ర కీలకంగా చూస్తున్నారు. గూడూరులో మాజీ ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్, పనబాక కృష్ణయ్య బాధ్యతలు తీసుకునేలా కనపిస్తు న్నారు. వెంకటగిరిలో కురుగుండ్ల రామకృష్ణ, సూళ్లూరుపేటలో నెలవల సుబ్రమణ్యం, పరసా రత్నం,తోపాటు వేనాటి రామచంద్రారెడ్డి కీలకంగా కానున్నారు. లోకేష్ పాదయాత్రలో ఒకటో, రెండు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. లోకేష్ పాద యాత్ర నెలరోజులు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జరగనుంది. అన్ని మండ లాలు టచ్ చేస్తూ తిరుగుతారని తెలు స్తోంది. ప్రజలు ఉత్సాహం, ఊపును చూసి మరికొంత పెరిగే అవకాశాలు లేకపోలేదు. లోకేష్ పాదయాత్రలో పెద్ద నేతలంతా కలిసి వస్తారని ఆపార్టీనేతలు అంటున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

రేపు జెఎస్ ట్రస్ట్‌లో రాష్ట్ర సదస్సు..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజావైద్యులు డాక్టర్ జెట్టి శేషారెడ్డి సంస్మరణలో భాగంగా 13వ స్మారక రాష్ట్ర సదస్సు నిర్వహిస్తు న్నారు. రేపు (ఆదివారం) ఉదయం 9.30 గంటలకు నెల్లూరు నగరంలోని డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు నగేష్ తెలిపారు. ఈ సదస్సులో రెండు ప్రధాన అంశాలపై ప్రముఖులు ఉపన్యిస్తారని, . ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ "జాతీయ వాదం-ప్రస్తుత పోకడలు" అంశంపై ప్రసంగిస్తారని, ఆంధ్రప్రదేశ్ మాజీ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ పి.వి. రమేష్ "ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య వ్యవస్థ - రేపటి అవసరాలు - ప్రభుత్వ బాధ్యత" అంశంపై ప్రసంగిస్తా రన్నారు. విశిష్ట అతిథిగా మాజీ శాసనమండలి సభ్యులు విటపు బాలసుబ్రమణ్యం ఈ సదస్సుకు హాజరవుతారన్నారు. డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ రాష్ట్ర సదస్సును డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల, ప్రజా ఆరోగ్య వేదిక, జన విజ్ఞాన వేదిక, ఎ.పి.మెడికల్ అండ్ సేల్స్ రెప్స్ యూనియన్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తు న్నా యన్నారు. ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.



మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

విభజన హామీల అమలులో కేంద్రం వైఫల్యం

11న వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం ఎపి ప్రజలకు చేసిన వాగ్దానాలు, విభజన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీలు పేర్కొన్నాయి. శుక్రవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో వామపక్ష పార్టీలు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ విశాఖపట్ట ణంలోని స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయకుండా ప్రభుత్వమే నిర్వహించాలని గడిచిన మూడేళ్లుగా ప్రజలు, వామపక్ష పార్టీలు ఆందోళన చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అధికారంలోని వైసిపి ప్రభుత్వ నేతలు, ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు ప్రధాని మోడీతో చర్చలు నిర్వహించి ప్రభుత్వమే విశాఖస్టీల్ ప్లాంట్‌ను నిర్వహించే విధంగా ఒప్పించాలన్నారు. ఈ నెల 11వ తేదీన విశాఖపట్టణానికి వస్తున్న బిజెపి నాయకులు అమిత్‌షాతో విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయడం లేదంటూ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన హామీలను అమలు చేయాలని, ముఖ్యంగా ప్రత్యేక హోదా,విభజన హామీలు అమలు చేయక పోవడం , ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు.దీనికి వ్యతిరేకంగా, దేశ ప్రధానిగా నరేంద్రమోడీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బిజెపి నాయకులు రాష్ట్ర పర్యటనకు రావడాన్ని వామపక్షాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. అందులో భాగంగా ఈ నెల 11వ తేదీన విశాఖపట్టణానికి అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు చేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నగరంలో నిర్వహించే నిరసన ప్రదర్శన కార్యక్రమానికి ప్రజలు భారీ స్థాయిలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విభజన హామీలు అమలు చేసే క్రమంలో ఎపికి ప్రత్యేక హోదాను కల్పిస్తామని ప్రకటించి నేడు ఆదిశగా ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. రైల్వే జోన్, వెనకబడిన ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యేక నిధుల కేటాయింపు వంటివాటిల్లో ఏ ఒక్కటీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతుంటే కేంద్ర ప్రభుత్వాన్ని అధికారంలోని వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్ష హోదాలో ఉన్న టిడిపి, మరో పార్టీ జనసేన నాయకులు ప్రశ్నించక పోవడం శోచనీయమన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు రాష్ట్ర పర్యటనకు రావడం ఏమాత్రమూ సమంజసం కాదన్నారు. బిజెపి అనుసరిస్తున్న ప్రాంతీయ విభాగాలను ప్రజలు గుర్తించాలన్నారు. తప్పుడు విధానాలు అనుసరిస్తున్న బిజెపి నాయకులు రాష్ట్ర పర్యటనకు రావడాన్ని వామపక్షాలు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించవన్నారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, సాగర్, అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు-తిరుపతి మధ్య ఎలక్ట్రిక్ బస్సులు

ఆర్‌టిసి చైర్మన్ మల్లికార్జున రెడ్డి ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎపిఎస్ఆర్‌టిసి ఆధ్వర్యంలో జిల్లా ప్రజలకు విద్యుత్ ఏసి బస్సుల సౌకర్యం అందు బాటులోకి తీసుకొచ్చింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఎపి ఎస్ఆర్‌టిసి) చైర్మన్ ఎ. మల్లికార్జున రెడ్డి శుక్రవారం ఆర్‌టిసి డిపో ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. నెల్లూరు-తిరుమతి మధ్య 12 బస్సులు రాకపోకలు సాగించనున్నాయని తెలిపారు. ఆరు బస్సులు నిర్ణీత సమయంలో నెల్లూరు నుంచి బయలుదేరితే మరో ఆరు బస్సులు తిరుపతి నుంచి ప్రారంభం అవుతాయన్నారు. ఇప్పటికే ఎపిఎస్ఆర్‌టిసి ఓలెక్ట్రా గ్రీన్టెక్ సంస్థకు చెందిన 50 బస్సులను తిరుపతి, తిరుమల మధ్య నడుపు తోందన్నారు. కొద్ది రోజుల క్రితం తిరుపతి-కడప మధ్య ఎలక్ట్రిక్ ఏసి బస్సుల సేవలు ప్రారంభ మయ్యా యన్నారు. తాజాగా నెల్లూరు-తిరుపతి రూట్లో ఓలెక్ట్రా గ్రీన్ టెక్ ఏసి విద్యుత్ బస్సుల సేవలను ఆర్‌టిసి ప్రారంభించిందన్నారు. ఈ బస్సులో డ్రైవర్ సహా 35 మంది ప్రయాణం చేసేందుకు అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్, ప్రయాణికుల సామర్థ్యాన్ని బట్టి ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 200 కిలోమీటర్లు ఈ బస్సులు ప్రయాణం చేస్తాయన్నారు. పర్యావరణ హితమే లక్ష్యంగా ఆర్‌టిసి విద్యుత్ బస్సులను ప్రవేశ పెడుతోందని చెప్పారు. త్వరలో మరిన్ని పట్టణాల నుంచి విద్యుత్ బస్సుల సేవలు అందిస్తామన్నారు. ప్రభుత్వం విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే తిరుపతి, తి రుమల, తిరుపతి కడపల మధ్య రాకపోకలు సాగిస్తున్న విద్యుత్ బస్సులకు మంచి ఆదరణ లభి స్తోందని వివరించారు. కార్యక్రమంలో ఎపిఎస్ఆర్‌టిసి జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజ, ప్రజా రవాణా శాఖ , ఓలెక్ట్రా గ్రీన్ టెక్ అధికారులు పాల్గొన్నారు.

బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ఎపికి ప్రత్యేక హోదాతో పాటు హైదరాబాదును ఉమ్మడి రాజధానిగా మరో 10 ఏళ్లపాటు పొడిగించాలని ప్రత్యేక హోదా జై భీమ్ ఉద్యమ ఏపీ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కె. సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని టౌన్‌హాల్‌లో ప్రత్యేక హోదా జై భీమ్ ఉద్యమ ఎపి రాష్ట్ర జేఏసి కన్వీనర్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలు రాజకీయ పార్టీ నేతలు ,కార్మిక ,విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రముఖులు మాట్లాడుతూ విభజన సమయంలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వట్టి నీటి మూటలుగా మిగిలిపోయాన్నారు. అంతే కాకుండా రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టివేశాయన్నారు. రాష్ట్రం పురోగతి సాధించాలంటే ప్రత్యేక హోదా తో పాటు రాయితీలు ఇచ్చి తీరాల్సిందేనని ముక్త కంఠంతో తీర్మానం చేశారు. ముఖ్యంగా హైదరాబాదును ఉమ్మడి రాజధానిగా మరో 10 ఏళ్లు పొడిగించాలని, తద్వారా ఏపీ ప్రాంత విద్యార్థులకు కళాశాలల్లో యూనివర్సిటీలలో 15 శాతం రిజర్వేషన్ లబ్ధి పొడిగించబడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ఏపీ ప్రాంత పెట్టుబడి దారులకు స్థిరనివాసం ఏర్పరచుకున్న వారికి భద్రతాపరంగా చట్టపరమైన హక్కు కల్పించాలన్నారు. మరోవైపు జల సమస్యలు భౌగోళిక సమస్యలు 10,11 షెడ్యూల్లో పొందుపరిచిన అంశాలు తేలకముందే హైదరాబాదుపై ఉన్న హక్కును కోల్పోతే రాబోయే రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తీవ్ర పరిస్థితులు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాదు రాజధానిగా మరో 10 ఏళ్లు పొడిగించాలని డిమాండ్ చేశారు. వీటిని సాధించేందుకు ఐక్యఉద్యమ కార్యాచరణ రూపొందించామని నూతన కమిటీల ద్వారా ప్రత్యేక హోదా ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేస్తామని కన్వీనర్ కె.సంజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యానాదుల సంఘం అధ్యక్షుడు కె.సి. పెంచలయ్య, టిడిపి కార్యాలయ కార్యదర్శి ఊరుందర సురేంద్ర, బర్నబాసు, పీస్ కమిటీ మెంబర్ హదయ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.డి. సిరాజ్,అమూల్యస్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పిపి టోనీబాబు, ఐపిసి పార్టీ జిల్లా అధ్యక్షురాలు జి అంజనీ దేవి, సిపిఎం నాయకురాలు షేక్ మస్తాన్‌బీ, సిపిఐ నాయకులు షేక్ షాన్ వాజ్ , షేక్ మున్న, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

సిఎంను కలిసిన ఎంఎల్‌సి 'పర్వతరెడ్డి'

ప్రజాశక్తి-నెల్లూరు: కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ సిపిఎస్ రద్దు లాంటి నిర్ణయాలను తీసుకున్నందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి భవిష్యత్తులో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల తమ ప్రభుత్వం వీలైనంతవరకు సానుకూలంగా ఉంటుందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు ఏ ప్రభుత్వం తీసుకోలేని సాహసోపేత నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోవడంతో సిఎంకు ధన్యవాదాలు తెలియజేశారు.ప్రధానంగా ఆర్టీసీ ఉద్యోగులు, ఎయిడెడ్ అధ్యాపకులను, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు.10 వేల మందికి పైగా లాంగ్వేజ్ పండిట్స్‌ను స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోట్ చేశారన్నారు. నాడు-నేడు ద్వారా అభివద్ధి కార్యక్రమాలు, నేడు 10 వేల మందికి పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం, సిపిఎస్‌ను రద్దు చేయడం, ఇలాంటి అనేక సంస్కరణలతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మంచి నిర్ణయాలను తీసుకుందన్నారు.మిగిలిన వారికి త్వరలోనే మంచి జరుగుతుందని తెలిపారు.

మంత్రి 'కాకాణి'కి డాక్టరేట్

ప్రజాశక్తి-వెంకటాచలం: మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇకనుంచి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి గా గౌరవం పొందనన్నారు.మండలంలోని కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి రీసెర్చ్‌లో భాగంగా పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు, చోటు చేసుకున్న పరిణామాలపై అధ్యయనం చేసి, పిహెచ్‌డి నివేదిక (వైవా)ను యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రజెంటేషన్ చేసి సమర్పించారు. పిహెచ్‌డి కోర్సును పూర్తిచేసిన మంత్రి, శుక్రవారం కోర్సు చివరిదశ వైవా ప్రజెంటేషన్‌ను విజయవంతంగా పూర్తిచేసి, వైవా కమిటీ సభ్యులు, అధ్యాపకుల ప్రశంసలు అందుకున్నారు. మంత్రి ప్రజెంటేషన్‌ను అభినందించి, డాక్టరేట్‌కు కమిటీ సభ్యులు. సిఫార్సు చేశారు. అనంతరం విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జిఎం సుందరవల్లి మంత్రికి ధ్రువీకరణ పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ మూడేళ్ల పిహెచ్‌డి పరిశోధనలో భాగంగా ఇదివరకే సమర్పించిన థీసిస్ ను మూడు రాష్ట్రాల ప్రొఫెసర్లకు పంపగా, వారు దీనిపై ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని, సంతప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. రాత పరీక్ష, సెమినార్‌ను పూర్తి చేసుకొని, ప్రస్తుతం తుది అంకమైన వైవాను యూనివర్సిటీ అధ్యాపకుల సమక్షంలో విజయవంతంగా ప్రజెంటేషన్ చేసినట్లు మంత్రి చెప్పారు. దీంతో పి హెచ్‌డి కోర్సు పూర్తయినందున ఈ కోర్సు పూర్తి చేసేందుకు తనకు సహకరించిన యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది అందరికీ మంత్రి ప్రత్యేకంగా హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పారదర్శకంగా ఎవరి ప్రమేయం, మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదను జమ చేస్తున్నట్లు చెప్పారు. అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, వాహన మిత్ర, పేదలందరికీ ఇల్లు, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, ఆరోగ్య బీమా, సంపూర్ణ పోషణ ఇలా అనేక రకాల సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని మంత్రి తన ప్రజెంటేషన్లో కమిటీ సభ్యులకు వివరించారు.

సర్టిఫికెట్‌ను అందజేస్తున్న దృశ్యం

మంత్రికి అభినందనలు

.విజయవంతంగా పి హెచ్ డి పరిశోధన పూర్తి చేసిన మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డికి కలెక్టర్ ఎం.హరినారాయణన్, విఎస్‌యు వీసీ ప్రొఫెసర్ సుందరవల్లి, విఎస్‌యు అధ్యాపకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో విక్రమ సింహపురి వైస్ ఛాన్సర్ సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, వైవా కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, విఎస్‌యు డీన్ శ్రీనివాసరావు, అధ్యాపకులు ప్రొఫెసర్ చెంచు రెడ్డి, సుజా ఎస్ నాయర్, ప్రొఫెసర్ మధుమతి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకుడు వల్లెపు నరసింహం మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు

సిపిఎం సీనియర్ సభ్యుడు వల్లేపు నరసింహం (85) వడగాలి దాటికి తట్టుకోలేక శుక్రవారం మతి చెందినట్లు వారి బంధువులు తెలిపారు. సిపిఎంలో చేరి చురుకుగా పనిచేస్తున్న నరసింహానికి వయసు మీద పడడంతో గతేడాది కాలంగా ఇంటికే పరిమితమయ్యారు. పార్టీ వ్యవహారాలు గురించి తెలుసుకుంటూ ఉండేవారు. గత వారం రోజులుగా వడగాలులకు సొమ్మ సిల్లి పడిపోవడంతో ప్రాథమిక చికిత్స చేయించినా ఫలితం లేదు. శుక్రవారం ఆయన మతి చెందారు. గుడ్లూరులోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. నిరుపేదల సమస్యలపై నిరంతరం పోరాడే వారని సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య, దామా కష్ణయ్య, కొమరగిరి అంజయ్య, తదితరులు కొనియాడారు.

సమస్యల పరిష్కారం కోసమే సదస్సులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడమే సదస్సుల ముఖ్యోద్దేశమని తహశీల్దార్ హమీద్ పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

రెవెన్యూ సదస్సులో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అయన స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కారమార్గం చూపేందుకు కషి చేస్తామన్నారు. ఈ మేరకు విఆర్ఒలకు ఆదేశాలు జారీ చేశారు. సదస్సులో 31 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరు మండలం పాజర్ల గ్రామానికి చెందిన హనుమంతు (43) అనుమానాస్పద స్థితిలో మతి చెందినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. మతదేహం పై గాయాలు ఉండ డంతో ఎవరో ఉద్దేశపూర్వకంగా కొట్టి చంపేసినట్లు అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పొట్లూరు- పాజర్ల మధ్య అడవి దగ్గర జామాయిల్ చెట్ల మధ్యలో మతదేహాన్ని గుర్తించారు.

పావుర్ల గ్రామానికి చెందిన హనుమంత తోటి వారితో మద్యం సేవించేందుకు గురువారం సాయంత్రం అడవిలోకి పోయినట్లు కొందరు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. రాత్రి సమయానికి హనుమంతు ఇంటికి రాకపోవడంతో వెతుకులాడారు. శుక్రవారం ఉదయం అడవిలో మతి చెంది ఉన్నట్లు గుర్తించి పోలీసులకి సమాచారం పంపారు. ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించారు.

మూతి, తలపై గాయాలు తగిలి ఉండటంతో ఎవరో కొట్టి చంపేసి ఉంటారని భావిస్తున్నారు. మదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. హనుమంతుతో పోయిన యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఆ యువకుడు తోటి మరో ఇద్దరు యువకులు ఉన్నట్లు అనుమానించిన పోలీసులు వారి కోసం గాలింపుచర్యలు చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మతుడికి ముగ్గురు కుమార్తెలు, భార్య ఉంది. ఇద్దరు కుమార్తెలకి వివాహం చేశాడు. మూడవ కుమార్తె చదువుకుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

పోర్టులో కార్మిక చట్టాలు అమలు చేయాలి

-కార్మికులకు అండగా సిఐటియు జిల్లా కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు

కృష్ణపట్నం పోర్టులో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని, కార్మిక హక్కుల సాధనకు వారు చేసే ఆందోళనలకు, ఉద్యమాలకు సిఐటియు జిల్లా కమిటీ అండగా ఉంటుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, కృష్ణపట్నం పోర్టు క్లీనింగ్ అండ్ ఫార్వాడింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు అదాని చేతిలోకి వచ్చిన తరువాత లాభాల బాటలు పయనిస్తుందన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో 2022 -23 ఆర్థిక సంవత్సరంలో కోట్లాది రూపాయలు లాభాలు ఘటించిందన్నారు. అటువంటి పోర్టులో కార్మిక చట్టాలు, కనీస హక్కులు అమలుచేయాలని సిఐటియు ఎప్పటి నుంచో కోరుతుందన్నారు. కార్మిక శాఖ అధికారులు స్పందించి పోర్టును సందర్శించి కార్మిక చట్టాలు అమలుకు చర్యలు తీసుకోవాలని పలు మార్లు విజ్ఞప్తి చేసినా స్పందన కనిపించడం లేదన్నారు. పోర్టులో పనిచేసే కార్మికులు యాజమాన్యం బోనస్ చెల్లించాలని అడగటంలో ఎటువంటి తప్పులేదన్నారు. సమాన పనికి సమాన వేతనం అందజేయాలని కోరుతున్నారన్నారు. స్కిల్డ్, హైస్కిల్డ్ కార్మికులను విభజన చేసి అందుకు అనుగుణంగా వేతనాలు అందజేయాలని యాజమాన్యాన్ని కోరడంలో ఎటువంటి తప్పు లేదన్నారు. అదాని ట్యాగ్ ఉన్న వారికి, యాజమాన్యం పక్షంలో ఉన్న వారికి ఇటీవల ఇంక్రిమెట్ అందజేశారని, వాస్తవానికి కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు ఇంక్రిమెంట్స్ , బోనస్ అందించడం లేదన్నారు. కనీస బోనస్ 8.33 అందించాల్సి ఉందన్నారు. చర్చలకు హాజరు కాకుండా పోర్టు యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. కార్మికులు ఆగ్రహించి శుక్రవారం మెరుపు సమ్మెలోకి వెళ్లడంతో యాజమాన్యం బుజ్జగించే ప్రయత్నం చేసి మరో వారం రోజులు సమయం కావాలని అడిగిందన్నారు. వారం రోజుల్లో వాస్తవంగా కార్మికులకు న్యాయపరంగా రావాల్సిన ఇంక్రిమెంట్, బోనస్‌లు అందజేయకపోతే అదాని యాజమాన్యం కార్మికుల ప్రతిఘటనకు గురికావాల్సి వస్తుందన్నారు. పోర్టు కార్మికులకు అండగా జిల్లా సిఐటియు కమిటీ నిలుస్తుందని, సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, నాయకులు కె.పెంచలనర్సయ్య, జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రైతుల అభ్యున్నతిని దష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వ్యవసాయ సలహా మండలి (ఏఎబి) చైర్మన్ చిల్లకూరు ప్రసూనా పేర్కొన్నారు. శుక్రవారం వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏఎబి సమావేశం జరిగింది. ఎంఏఒ వివి శిరీష రాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రసూనా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసి రైతులకు అన్నివిధాలుగా అండగా నిలుస్తున్నారన్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌ను పురస్కరించుకొని రైతులకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతుభరోసా కేంద్రాల ద్వారా సకాలంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివద్ధి చెందాలని సూచించారు. ఎంఏఒ శిరీష రాణి మాట్లాడుతూ జూన్‌లోనే నైరుతీ రుతుపవనాలు వస్తాయని వాతావరణ శాఖ చెబుతుండడంతో రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని తెలిపారు.ఖరీఫ్ సాగుకు అనుగుణంగా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పచ్చిరొట్ట ఎరువుల ఆవశ్యకత, భూసార పరీక్షల ఆవశ్యకతల గురించి అవగాహన కలిగించారు.పిఎం కిసాన్, ఇకెవైసి తదితర అంశాలపై చర్చించారు. పశువైద్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు పశువులకు గాలికుంటు వ్యాధితో పాటు వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. సమావేశంలో ఏఎబి సభ్యులు, ఏఇఒలు, విఏఎలు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న

'జెబి'లో 'స్పోర్ట్స్‌డే'

ప్రజాశక్తి - కావలి : స్థానిక జవహర్ భారతి డిగ్రీ కళాశాల ఆవరణలోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో జె.బి. డిగ్రీకళాశాల 'స్పోర్ట్స్‌డే'ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒకటో పట్టణ ఎస్.ఐ. పి.జమాల్‌వలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను జవహర్‌భారతి కళాశాలలో చదవలేకపోయానని, అంతటి అదృష్టం తనకు కలగలేదని, విద్యార్థులు ఈ కళాశాలలో ఉన్న అద్భుతమైన క్రీడా సౌకర్యాలు ఉపయోగించుకుంటూ చదువులపై శ్రద్ధ చూపాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ జె.బి.కళాశాల ఒక గొప్ప దార్శనికుడు, విద్యావేత్త, విద్యాప్రదాత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి కళాశాల ప్రారంభం నుండి ఒకవైపు చదువుకు, మరోవైపు ఆటలకు ప్రాధాన్యతనిచ్చారన్నారు. దానిని వారి కుమారుడు దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి కొనసాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి దొడ్ల ఆదిలక్ష్మి, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు పాల్గొన్నారు. ఎడ్యుకేషన్‌హెడ్ సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి స్పోర్ట్స్ యాక్టివిటీ 2022-2023 సంవత్సరానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్ రిపోర్ట్ సభముందు ఉంచారు. డా॥పి.ప్రసాద్‌రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్ అతిథుల చేతులమీదుగా సుమారు 150మంది విద్యార్థులకు నగదు బహుమతులుఅందజేశారు. సెల్ఫ్‌ఫైనాన్స్ లెక్చరర్ బి.వి.రమణ అతిథులను ఆహ్వానించగా డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి వందన సమర్పణ చేశారు.

మహ్మద్‌లు 'బిసి -ఇ' లే ..

ప్రజాశక్తి-నెల్లూరు: ఇంటి పేరు మహమ్మద్ గా ఉన్న వారందరూ బిసి ఇ లే అని అయితే వాలంటీర్లు, వి.ఆర్.ఓ లు చాలా ప్రాంతాల్లో ఓసి గా పరిగణనలోకి తీసుకుని ఓసి సర్టిఫికెట్ లు ఇస్తున్నారని ఇది పూర్తిగా అవగాహన రాహిత్యం వలన జరుగుతుందని ఆవాజ్ జిల్లా కమిటీ శుక్రవారం ప్రకటనలో తెలిపింది. పాఠశాల అడ్మిషన్లలో సైతం మహమ్మద్ అని ఉంటే బిసి ఇచ్చే స్థానంలో ఓసి అని ఇస్తున్నారన్నారు. అధికారులు ఒక్కో మండలంలో ఒక్కో రకంగా ఇస్తున్నారని అందువలన మహమ్మద్ లకు ఎవరైనా బిసి ఇ ఇవ్వకుండా తిరస్కరిస్తే ఆవాజ్ వారిని 8019831150, 70136 18840 సంప్రదించాలని ఆవాజ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్. రఫీ, షేక్ రఫీక్ కోరారు.

అనం వ్యాఖ్యలపై వైసిపి నాయకుల ఖండన

ప్రజాశక్తి-మర్రిపాడు : ఇటీవల స్థానిక వైసిపి కార్యాలయంలో ముఖ్యమంత్రిపై ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలను వైసిపి నాయకులు ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ప్రెస్‌క్లబ్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజల్లోకి వెళితే అభివృద్ధి, సంక్షేమాన్ని వారే వివరిస్తారని, రాజకీయాల్లో మేకపాటి కుటుంబం ఆదర్శవంతంగా అనినిలిచే తావులేకుండా ఉంటారని, అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచిస్తూ గురించి తెలుసుకోకుండా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, సీనియర్ నాయకులు గంగవరపు శ్రీనివాసులునాయుడు, పిఎసిఎస్ ప్రెసిడెంట్ సోమల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి కొంకి శ్రీనివాసులునాయుడు, ఎంపిటిసి హజరత్ రెడ్డి, ముటుకుండు లక్ష్మిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, అల్లంపాడు సచివాలయ కన్వీనర్ మోహన్, కొమ్మూరి ప్రతాప్, జయరామయ్య, రవీంద్రబాబు, సర్పంచ్‌లు గుర్రం శ్రీనివాసులు, రామ్మోహన్, గుర్రం తిరుపాలు, నరసింహారావు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

ప్రజాశక్తి-కావలి : వైద్య విధాన పరిషత్ చట్టాన్ని రద్దుచేసి అందులో ఉన్న ఆసుపత్రులన్నింటినీ ఒక డైరెక్టరేట్‌గా మార్పు చేస్తూ ఉద్యోగులకు జీరో వన్ జీతో పద్దు ద్వారా జీతాల చెల్లింపుకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించినందుకు శుక్రవారం ఎపి వైద్య విధాన పరిషత్ ప్రధాన కార్యాలయమైన కమిషనర్ వైద్య విధాన పరిషత్ గొల్లపూడిలో వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం పక్షాన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం నిర్వహించారు. సిఎం ఫోటోకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి సరళమ్మ జాయింట్ కమిషనర్, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లి కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేష్ కుమార్, వైద్య విధాన పరిషత్ డాక్టర్ జెఎసి చైర్మన్ డాక్టర్ రాబర్ట్ బర్నల్, ఇతర ప్రభుత్వ, వివిధ జిల్లాల నుండి వచ్చిన నాయకులు ఇతర అధికారులు , కమిషనర్ కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

మొదటి విడత మేనిఫెస్టోతో సంతోషం

ప్రజాశక్తి-కలిగిరి : 5 కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తు గ్యారెంటీ ఇస్తూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మొదటి విడత మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల జీవితాలు సుఖసంతోషాలతో, ఆనందంతో ఉండేందుకు వీలుగా ఉందని ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. మహానాడులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ నియోజకవర్గ చర్చా వేదిక కార్యక్రమం కలిగిరి క్యాంపు కార్యాలయంలో బొల్లినేని వెంకటరామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలను పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయ రామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, అన్ని మండలాల నాయకులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :వేసవి విజ్ఞాన శిబిరం నేటికి 33 రోజులు అయిందని ఆత్మకూరు గ్రంథాలయ శాఖ ఇంచార్జ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఆత్మకూరు బ్రాంచ్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ సాధిక్ హుస్సేన్ వచ్చారని తెలిపారు. పిల్లలు తయారుచేసిన పేపర్ క్రాఫ్ట్ డ్రాయింగ్ తదితర కృత్యాలను పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం లైబ్రరీ ఇన్‌ఛార్జ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జూన్ 11వ తేదీ ముగింపు సమావేశంలో వివిధ కృత్యాలలో ప్రతిభ కనపరచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని తెలియజేశారు. లైబ్రరీ అసిస్టెంట్ ఎల్ తనూజ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ రామిరెడ్డిపై విమర్శలు తగవు

ప్రజాశక్తి - కావలి: రెండుసార్లు కావలి ఎంఎల్‌ఏగా గెలిచిన ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని విమర్శించే స్థాయి జిల్లా బిజెపి అధ్యక్షుల గుండ్లపల్లి భరత్‌కుమార్‌కు లేదని వైసిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వైసిపి ముఖ్యనాయకులు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌యాదవ్, పట్టణ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, వడ్డమూడి వెంకటేశ్వర్లు, చైతన్య, కుందుర్తి శ్రీనివాసులు మాట్లాడారు. సమావేశంలో వైసిపి నాయకులు కుందుర్తి కామయ్య, జగిర్ల మహేంద్రయాదవ్, చెన్ను ప్రసాద్‌రెడ్డి, మండలి కృష్ణారావు, చీకుర్తి కోటయ్య, కలికి శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-కావలి : నూతనంగా కావలి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న శివారెడ్డిని జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మిట వెంకట సుబ్బయ్య, మస్తాన్, ఆలా శ్రీనాథ్, రవి కుమార్, మురళి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సుధీర్, చిరత జడ, ఫాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ ప్లాట్లను శుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి-నెల్లూరు: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రజారోగ్యశాఖ నిర్వహిస్తున్న పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా బాధ్యతగా సహకరించాలని, ఖాళీ ప్లాట్ల యజమానులు వారి స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. కార్యాలయంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటేషన్ సూపర్‌వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి సమక్షంలో ఎసిఎస్ఆర్ కూరగాయల మార్కెట్, కొత్త మార్కెట్ లోపల, బయట ఎదురయ్యే సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్, తూనికలు కొలతలు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖల సిబ్బంది తో అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో ట్రాఫిక్ డిఎస్‌పి, సిఐ, ఎస్సైలు, తూనికలు, కొలతలు, మునిసిపల్ అధికారులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, గోశాల నిర్వాహకులు ఇంజనీరింగ్ జైన్ పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే ప్రగతిపథం

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ సంస్థ ప్రగతి పథంలో నడవాలంటే ఆపరేషన్ అధికారులకు, ట్రాన్స్ కో అధికారుల మధ్య సమన్వయంతో వ్యవహరించాలని ట్రాన్స్‌కో డైరెక్టర్ ఎవిబి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని విద్యుత్ భవన్‌లోని స్మార్ట్ భవనంలో జిల్లా ఎస్‌పిడిసిఎల్, ట్రాన్స్‌కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాదిత పెండింగ్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన

మర్రిపాడులో మాట్లాడుతున్న రామ్మోహన్

ప్రజాశక్తి మర్రిపాడు

మండ ల వ్యసాయ శాఖ కార్యాలయం లో రైతు భరోసా కేం ద్రం, సిహెచ్‌సి లపై అవగా హన, రిజిస్టర్ నిర్వహణ గురించి గ్రామ వ్యవసాయ సహాయకులకు శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ అవగాహన కల్పించారు. ఖరీఫ్ పంటలకు సంబందించి ముందస్తుగా ఎరువుల అంచనాపై వివరించారు. ప్రతి ఆర్‌బికెలో 20 మట్టి నమూనాలు సేకరించాలని, అలాగే 50శాతం సబ్సిడీతో పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు రైతుభరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని తీసుకువెళ్లాలని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె .వెంకటేశ్వర్లు, 16 మంది గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి శ్రీహరి మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు వ్యవసాయ అధికారి శ్రీహరి పలు సూచనలు చేశారు. గ్రామాలలో రైతులకు పంట దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. మండలంలోని ఆర్‌బికెలలో పచ్చి రొట్ట ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీపై భూసార విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-జలదంకి : రైతులకు పొలాలలో భూసారాన్ని పెంచే విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు వ్యవసాయ అధికారిని బి.శైలజ శుక్రవారం తెలిపారు. మండలంలో అధికంగా జనుములు, జీలగలు భూసరాన్ని పెంచి పంటలు పుష్కలంగా పండేందుకు దోహదపడతాయని తెలిపారు. రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లను సంబంధిత అధికారులకు అందజేసి 50శాతం సబ్సిడీపై విత్తనాలను పొందాలన్నారు. జీలగలు మార్కెట్లో రూ.79 రూపాయలు కాగా తాము సబ్సిడీపై 39.50 పైసలకు అందజేస్తున్నామన్నారు. జనములు మార్కెట్లో కేజీ రూ.84 కాగా తాము సబ్సిడీపై రూ.42 రైతులకు అందజేస్తున్నామన్నారు. ఎఇఒ మునెమ్మ, ఆర్‌బికె అసిస్టెంట్లు గిరిబాబు (అన్నవరం), శివప్రియ (జలదంకి వన్), చరణ్ (జలదంకి టు), ప్రత్యూష (గట్టుపల్లి), మమత (చిన్న క్రాక), తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి- వరుకుంటపాడు : 2023 ఖరీఫ్ సీజన్‌కి అవసరమైన విత్తనాలు ఎరువులు ప్రతి రైతు భరోసా కేంద్రంలో అవసరమైన రైతులకు అందించాలని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో జరిగిన గ్రామ వ్యవసాయ సహాయకుల సమీక్షలో ఆయన మాట్లాడారు. పిఎం కిసాన్ ఈకెవైసి త్వరగా పూర్తి చేయాలని సిహెచ్‌సి గ్రూప్ ద్వారా పొందిన పనిముట్లను రైతులకు అద్దెకు తీసుకోవడానికి అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాబోయే ఖరీఫ్‌కు అవసరమైన విత్తనాలు ఎరువులు నిలువ ఉంచాలని తెలిపారు.

విద్యుత్ ఛార్జీలు పెంచడం అన్యాయం

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపడం చాలా దుర్మార్గమైన విషయమని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాను అధికారంలోకి వస్తే నవరత్నాల పాలన అందిస్తానని మంచి పాలన అందిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కరెంటు ఛార్జీలు, బస్ ఛార్జీలు, ఇంటి పన్నులు, నీటి పన్నులు, చెత్త పన్ను ఇంకా యూజర్ చార్జీల పేరుతో ప్రజల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. పెరిగిన నిత్యవసర ధరలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే, ఇప్పటికే ఇంధన వాడకం ఛార్జీలు, స్థిర చార్జీలు, కస్టమర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, సుంకంపై వడ్డీ, ఆలస్యానికి ఛార్జీలని ప్రజల నుండి వసూలు చేస్తున్నారని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు ట్రూఅప్ సర్దుబాటు ఛార్జీల పేరుతో 2014 సంవత్సరం నుండి 25 నెలల పాటు ప్రజలపై కరెంట్ ఛార్జీల భారాలు మోపి ప్రజల నడ్డి విరిచే విధంగా ప్రభుత్వం పాలిస్తుందన్నారు. ఇది చాలా దుర్మార్గమైన విషయమని, అంతేకాకుండా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల నుండి మరొక దోపిడీ చేయాలని ప్రభుత్వం దుర్మార్గంగా ఆలోచిస్తుంద న్నారు. ఈ ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఆందోళన కొనసాగిస్తామని పెంచలయ్య హెచ్చరించారు.

క్రైం కార్నర్

ఆటోను ఢీకొన్న కారు

- వ్య.కా.సం. కార్మికులకు గాయాలు

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆటోను కారు ఢీకొనడంతో వ్యవసాయ కార్మికులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని ఉప్పలపాడు జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. మంచాలపల్లి గ్రామానికి చెందిన పదిమంది వ్యవసాయ కార్మికులు మిరప కోతకు వెళ్లి ఆటోలో వస్తున్నారు. అతి వేగంగా వస్తున్న కారు ఆటోను ఢీకొంది. దీంతో ఆటో బోల్తాపడడంతో కార్మికులకు గాయాలయ్యాయి. వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. యాక్సిడెంట్ లో గాయపడ్డ వ్యవసాయ కార్మికులకు మెరుగైన వైద్య సహాయం అందించి వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని, ఆ పేద కుటుంబాలను ఆదుకోవాలని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు జొన్నలగడ్డ వెంకమరాజు, జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య డిమాండ్ చేశారు.

సిమెంట్ ట్యాంకర్ బోల్తా..

ప్రజాశక్తి-మర్రిపాడు : సిమెంట్ ట్యాంకర్ బోల్తాపడిన ఘటన శుక్రవారం మండలంలోని నందవరం సమీపంలో నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాల మేరకు.. బళ్లారి నుండి కృష్ణపట్నంకు సిమెంట్ లోడుతో వెళ్తున్న ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డారు.

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు - సోమశిల రోడ్డు సెంటర్లో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరికీ తృటిలో భారీ ప్రమాదం తప్పిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సోమశిల రోడ్ సెంటర్‌లో ఓ లారీ మలుపు తిరుగుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన సంఘటనలో సమీపంలోని ప్రజలు భారీగా కేకలు వేయడం వల్ల ఇద్దరికీ ప్రాణాపాయం తప్పింది. సడన్ బ్రేక్ వేయడంతో లారీ వెనక టైరు కింద పడిపోయిన ఇద్దరు వెంటనే లేచి పక్కకు వచ్చేశారు. లారీ వేగంగా వెళ్లి ఉన్న జనం కేక వేయకపోయినా ఆ ఇద్దరూ లారీ చక్రాల కింద నలిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడేది. క్షణాల్లో జరిగిన ఈ సంఘటన ఇద్దరికి ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

కోడిపందేల స్థావరంపై దాడి

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని సాయిపేట పంచాయతీ మన్నేరు వద్ద నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరంపై ఎస్ఐ ఖాజావలి తన బృందంతో శుక్రవారం దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఏడుగురు పందెం రాయుళ్లను, మూడు కోళ్లను, రూ.5350 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపనున్నట్లు ఆయన తెలియజేశారు.

కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి-ఉదయగిరి : వెంగమాంబ బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా భక్తులకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌తో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు ట్రస్ట్ అధినేత, టిడిపి నాయకులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండలం, నర్రవాడ శ్రీ వెంగమాంబ పేరంటాల దేవస్థానంలో వెలసియున్న అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పచ్చవ కరుణాకర్‌ను కలసి రానున్న బ్రహ్మోత్సవాలకు లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్నందున, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహక్కులతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆలయంలో దొడ్డా కొండలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చైర్మన్ పచ్చవ కరుణాకర్ పాలక మండలి సభ్యులను ఆయన అభినందించారు. గతేడాదిలాగే ఈ ఏడాది కూడా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా చర్యలు చేపడుతున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలో స్పందన వేదిక ద్వారా అందుకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్ వికాస్ మర్మత్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక 24 వ డివిజను కల్లూరుపల్లి ఇందిరమ్మ కాలనీ, జక్కా వెంకయ్య నగర్ తదితర ప్రాంతాల్లో స్పందన ఫిర్యాదులను కమిషనర్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. డివిజను పరిధిలోని హై టెన్షన్ విద్యుత్ వైర్లను వేరే ప్రాంతాలకు మార్చాలన్న ఫిర్యాదును స్థానికుల సమక్షంలో విచారితంచారు. విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదేవిధంగా అన్ని వీధుల్లో డ్రైను కాలువల నిర్మాణాలను చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి ఉప ఖజానా కార్యాలయ పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు ఈకెవైసి చేయించుకోవాలని ఉప ఖజానా అధికారి సిహెచ్ మమత ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఉప ఖజానా కార్యాలయ పరిధిలో 201 పెన్షనర్లు ఈకెవైసి చేయించుకోవాలని, అలాగే అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈకేవైసి చేయించుకోవాలని పిలుపునిచ్చారు. తక్కువ సమయం ఉన్నందున త్వరితగతిన ఈకెవైసి చేయించుకోవాలన్నారు.

పంచాయతీ కార్మికులను గుర్తించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : 1995 నుండి పంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్న వారిని సిఎం జగన్‌మోహన్ రెడ్డి గుర్తించకపోవడం బాధాకరమని సిఐటియు జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రకటనలో మాట్లాడుతూ 2014లోపు కాంట్రాక్టర్ విధులు నిర్వహిస్తున్న వారిని మాత్రమే రెగ్యులేషన్ చేయమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పడం 1995 నుండి పంచాయతీ కార్మికులు కాంట్రాక్టు బేసిక్‌లో వివిధ రకాలుగా పనిచేస్తున్న పంచాయతీ కార్మికులను గుర్తించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కర్నూల్‌లో రాష్ట్ర జిల్లా నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశామని కాంట్రాక్ట్ బేసిక్ అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్మికులను రెగ్యులేషన్ చేస్తామని అసెంబ్లీలో చర్చించిన అనంతరం చేస్తామని చెప్పారని, నేడు పంచాయతీ కార్మికులు ఊసే లేకపోవడం కార్మిక కుటుంబాలను మరింత భాదింప చేస్తుందన్నారు. కార్మికుల ఆశలను నీరు గార్చాయని, కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తా.. అన్న జగనన్న ప్రభుత్వం కార్మికులకు తీపి కబురు లేకపోవడం మరింత ఆవేదనకు గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్మిక కుటుంబాలకు అండగా నిలిచేందుకు జగనన్న తీపి కబురులో 95 సంవత్సరాలు నుండి ఎదురుచూస్తున్న కార్మికులను చేర్చి వారి కుటుంబాల్లో ఆనందం నింపాలని ఆయన కోరారు. ఇప్పటికే పంచాయతీ కార్మికులకు నాలుగు నెలల నుండి 9 నెలల వరకు జీతాలు జిల్లా యాత్రంగా రాలేదని, స్వచ్ఛభారత్ కార్మికులకు 9 నెలల జీతాలు రావాలని ఇలాంటి ఇబ్బందులతో కుటుంబ భారాన్ని మోస్తున్న కార్మికులను గుర్తించి అన్ని డిపార్ట్మెంట్ కార్మికులను గుర్తించినట్లు పంచాయతీ కార్మికులను గుర్తించి వారికి అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలవాలన్నారు.

'ఉపాధి' సామాజిక తనిఖీ

- నామమాత్రపు సమావేశంపై ప్రజలు అసంతృప్తి

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మెట్టుకూరి శిరీష అధ్యక్షతన ఉపాధి హామీ సామజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఈ సామజిక తనిఖీలో ఉపాధి హామీ ద్వారా చేసిన వర్కులు, చేసిన పనులకు సంబంధించిన కొలతల రికార్డులను పరిశీలించారు. పలు పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనిలో భారీ అవినీతి జరిగిందని ఆధారాలు ఉన్న అవేవి తనిఖీ వచ్చిన అధికారులు పట్టించుకోకుండా కేవలం రూ.33 వేలు తేల్చడంపై పలు విమర్శలు వస్తున్నాయి.

ఆర్‌టిసి ఉద్యోగులకు అభినందన సభ

ప్రజాశక్తి-కావలి : ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో గ్యారేజీ ఆవరణలో శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ నిర్వహణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా అత్యధిక ఇందనపొదుపు సాధించిన డ్రైవర్లు బాలకోటయ్య, కోదండయ్యలను, అత్యధిక బస్సు రాబడి తెచ్చిన కండక్టర్లు పీవీయస్ ప్రసాద్, సిహెచ్ వెంకటేశ్వర్లుకు నగదు బహుమతులను అందజేశారు. మెకానికల్ ఫోర్మాన్ ఎస్‌కె ఖాజామొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చెట్లు తొలగింపు

ప్రజాశక్తి బిట్రగుంట : పంచాయతీ కొత్తూరు గ్రామంలో విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న పిచ్చి చెట్లను జెసిబి సహాయంతో గ్రామ సర్పంచ్ గండూరి మంజుల తొలగించారు. కార్యక్రమంలో విశ్వనాథరావు పేట వైసిపి నాయకులు గండూరి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి చైతన్య, ఎలక్ట్రికల్ లైన్మెన్ ఏలియా, ఉప సర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ బొంత సుధీర్, తదితరులున్నారు.

'ఆరోగ్య పథకం'పై అవగాహన

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం తుమ్మలపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో శుక్రవారం "ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ ఆరోగ్యపథకం" కింద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మేఘనాథ్ చౌదరి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, ఎ.ఎన్.ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : గర్భిణులు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు పోషక విలువలు కలిగిన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని వైద్య అధికారిని కరిష్మా సూచించారు. ప్రధానమంత్రి సురక్షణ యోజన పథకం కింద స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు ఆమె వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ సుశీలమ్మ, సిహెచ్‌ఒ రాజశేఖర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : తుమ్మలపెంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం టీం సేవియర్స్ ఆధ్వర్యంలో గర్భిణులు రక్తహీనతను అధిగమించేందుకు అవగాహన కలిగి ఉండాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీం సేవియర్స్ మహిళా విభాగం సభ్యులు సౌందర్యదీపిక మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ అనీల్ కుమార్ టీం సేవియర్స్ చొరవను అభినందించారు. కార్యక్రమంలో నవ్య, రాజేష్, రమణ్ సుందర్, సుతేజ్, రోహిత్ పాల్గొన్నారు.

అదనపు కార్మికులతో పనులు

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన మేరకు అదనపు కార్మికులను నియమించుకుని, నిర్మాణ పనుల్లో వారిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని హౌసింగ్ విభాగం అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. స్థానిక హరనాథపురం, ముత్తుకూరు రోడ్డు కూడలిలోని భవన నిర్మాణ కార్మికులను కమిషనర్ శుక్రవారం కలిసి మాట్లాడారు. అవసరమైన లే అవుట్లలో అదనపు కార్మికులతో నిర్మాణ పనులు చేపట్టాలని హౌసింగ్ కార్పొరేషన్ డి.ఈ ని కమిషనర్ ఆదేశించారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-విడవలూరు : కోవూరు నియోజకవర్గంలో ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముదుగుర్తి గ్రామంలో శుక్రవారం 147వ రోజుకు చేరింది. ఆయనవెంట వైసిపి సీనియర్ నాయకుడు గ్రామపెద్ద కొండూరు వెంకటసుబ్బారెడ్డి, కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రతినిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రం అభివృద్ధి పథంలో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడంలో రాష్ట్ర ముందంజలో ఉందన్నారు. కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, పుండ్ల అచ్యుత్‌రెడ్డి, రామిరెడ్డి విజయభాను రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి-అల్లూరు : లబ్ధిదారులు వేగవంతంగా జగనన్న ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని కావలి హౌసింగ్ డిఇ రంగవర ప్రసాద్, ఎంపిడిఒ శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పురిణి గ్రామంలోని లేఅవుట్లను పరిశీలించి త్వరితగతిన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేరుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ అబ్దుల్ జమీల్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ లేఅవుట్ల లబ్ధిదారులతో మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. హౌసింగ్ డిఇ, మున్సిపల్ శాఖ సిబ్బందితో కలిసి పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీ గృహ నిర్మాణాల వద్దకు వెళ్లి అక్కడి లబ్ధిదారులతో వెంటనే ఇల్లును పూర్తి చేయాలని తెలిపారు. కావాల్సిన మౌలిక సదుపాయాలను తాము అందజేస్తామని ప్రభుత్వం పేదలకు ఇళ్లను అందించాలనే ఉద్దేశాన్ని ఇలా నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. కాబట్టి లబ్ధిదారులు నిర్మాణం వేగవంతం చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ నటరాజన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో పేరుకుపోయిన రెవెన్యూ భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తహశీల్దార్ అబ్దుల్ హమీద్ తెలిపారు. మండలంలోని తొడుగుపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ భూ సమస్యల గురించి రైతుల నుంచి వినతి పత్రాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యను పరిసీలించి త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో విఆర్‌ఒ కొండయ్య, సర్వేయరు కొండయ్య, బూత్ కన్వీనర్ మస్తానయ్య, రైతుల పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని బట్టేపాడు గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రస్తుతము గ్రామంలో కాలువల పూడికతీత పనులు జరుగుతున్నందున ఉపాధి కూలీలు గ్రూపుల వారీగా కొలతలు ప్రకారము పనిచేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొత్తము కూలీ రూ.272 పొందే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు వినోద్, క్షేత్ర సహాయకులు ఉన్నారు.

కావలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 6/2021

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తూర్పు యర్రబల్లి, రెప్రసెంటడ్ బై **బ్రాంచ్ మేనేజరు** - వాది

Vs

పాములూరి మాల్యాద్రి, వగైరా - ప్రతివాదులు

నోటీసు

D2. **ఉన్నం వెంకటేశ్వర్లు,** S/o **వెంకయ్య,** సాకిన్, వెలిగొండ, కొండాపురం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అను వారికి

ఈ నెంబరున వాది మీపైన రూ.26,47,480/- రాబట్టుకొనుటకు దావా వేసివున్నారు. ఇందు విషయమై మీకు గల ఆక్షేపణలు **తే30-06-2023** ది న **ఉదయం ఉదయం 10:30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

బట్టు రఘురామయ్య, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్
నెల్లూరు, సెల్: **99089 42177**

Before The V Addl. Motor Accident Claims Tribunal : Nellore

M.V.O.P.No. 413 / 2021

1. Kanchamreddy Krishna Reddy
2. Kanchamreddy Penchalamma - Claimants

Vs

1. M/S Megha Engineering and Infrastructures Limited., and having it's Office is situated at S-2, Technocrat Industrial Estate, Bala Nagar, Hyderabad-500018, Telangana State.
and 2 others - Respondents

Notice to 2nd Respondent

Ram Srihari, S/o **Ram Subba Reddy,** Driver of the Car bearing Registration No.AP.07-CV-3812 and residing at D.No.4/1198, Ramachandrapuram, Nawabpet, Nellore City. SPSR Nellore District.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే15-06-2023**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎం. సుందరయ్య యాదవ్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

CHANGE OF NAME & D.O.B.

I, SHAIK SHAKEER AHAMMAD S/o.SHAIK JEELANI BASHA, Residing at 2-417, Ramakotaiah Nagar, Kotturu, Nellore, SPSR Nellore Dt, AP. My actual name is **SHAIK SHAKEER AHAMMAD & My D.O.B : 01-01-1979** (Correct) in my Aadhar Card. But in my Passport my name mentioned as SHAIK SHAKEER AHAMAD & D.O.B: 19-08-1977(existing) I further declare that **both names** mentioned are **one and the same Person**

CHANGE OF NAME

I, **FAYAJUDDIN** (Old Name), son of **SHAIK SHARIFUDDIN** resident of H.No. 3-44, Rama nagar, Musunuru, KAVALI - 524 201, SPSR Nellore Dist. A.P. hereby declare that I have Changed my name as

SHAIK FAYAZUDDIN
(New Name)
hereafter call all purpose in future.

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE :: NELLORE
(IN THE ESTATE OF MINORS **GALAJU KATHYAYANI,** D/o. Late **GALAJU BRAHMAIAH** Alias **BRAHMAIAH ACHARI** AND **GALAJU DEVI DAKSHYANI,** D/o. **GALAJU BRAHMAIAH** Alias **BRAHMAIAH ACHARI**)

G.O.P.No.260/2023

Galaju Nagamani, W/o. Late **Galaju Brahmaiah** alias **Brahmaiah Achari,** Hindu, aged about 36 Years, R/o. D.No. 26-4-197, Drivers Colony, Wood complex, Near Ayyappa Temple, Nellore City, SPSR Nellore District. ... Petitioner

Vs

NIL ... Respondent

జనరల్ నోటీసు

పై నెంబరున, పిటిషనరుకు కుమార్తెలు అయిన **గాలాజు కాత్యాయణి** మరియు **గాలాజు దేవి దాక్షాయణి** (Daughters of **గాలాజు బ్రహ్మయ్య** అలియాస్ **బ్రహ్మయ్య ఆచారి)** మైనర్లు అయినందున, మైనర్లు తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో మైనర్ల భాగమును ఇతరులకు విక్రయించుటకు అనుమతి కోరుతూ మైనర్లుకు తల్లిగారైన **గాలాజు నాగమణి** (పిటిషనరు) పై తెలిపిన కోర్టులో **G.O.P.No.260/2023** ను దాఖలు చేసి యున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే13-06-2023** దిన **ఉదయం 10:30 గం॥లకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

Nellore District Registration - Nellore Sub-Registration - Nellore Rural Mandal - Nellore Municipal Corporation - Kanuparthipadu Panchayat & Village - in Patta No.**445**, Survey No.**199** an extent of Ac. **1-00** cents out of Ac. **3-28** cents within the following **boundaries : East :** The land of Peddamunaiah, **South:** The land of Panta Parandhami Reddy, **West:** Irrigation Channel, **North :** The land of Shaik Hussain Saheb. 2/15 Share of the Petitioners.

పి. ఉమామహేశ్వర్, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.